PRGI NO: TGTEL/25/A2356

# మేకార్తి దినపత్రిక


జర్నలిస్టులకు ఆహ్వానం
నూతనంగా ప్రారంభించిన
మేకార్తి దినపత్రిక పత్రికలో
అన్ని జిల్లాలలో స్టాఫర్లుగా,మండలాల్లో విలేకర్లుగా పనిచేయుటకు
జర్నలిస్టులు కావలెను
సంప్రదించాల్సిన నెంబర్స్
9014726022,6302041083

ఆదివారం 01-03-2026 | పేజీలు : 6 | వెల రు : 4/- | సంపుటి : 1 సంచిక : 179 | WWW.MEKARTHI DINAPATRIKA.COM

## పరిశ్రమలు, పెట్టుబడులు ముందుకు వస్తేనే

# దేశాభివృద్ధి



- ప్రభుత్వంతో విజ్ఞాన భాగస్వాములు కలిసినప్పుడే అభివృద్ధి చేపట్టిన సంస్కరణలు ఇప్పుడిప్పుడే ఫలితాలిస్తున్నాయి - గత దశాబ్ద కాలంలో ప్రభుత్వం మౌలిక సదుపాయాల కల్పనకు పెద్దపీట వేసాం
- వెబినార్ లో ప్రధాని నరేంద్ర మోదీ

దేశాభివృద్ధికి పరిశ్రమలు, పెట్టుబడులు, ఆవిష్కరణలతో ముందుకు రావాలని ప్రధాని నరేంద్ర మోదీ పిలుపునిచ్చారు. ఆయా పరిశ్రమలకు ఆర్థిక సంస్థలు ఆచరణాత్మక పరిష్కారాలతో అండగా నిలిచి మార్కెట్ నమ్మకాన్ని పెంచాలని సూచించారు. వికసిత్ భారత్ కోసం సాంకేతికత, సంస్కరణలు, ఆర్థికం అనే అంశంపై నిర్వహించిన బడ్జెట్ అనంతర వెబినార్లో ప్రధాని మోదీ ప్రసంగించారు.

## రాజ్యసభ కోసం

# పోటా పోటీ



● అభిషేక్ సింగ్ సంఘ్వీకి తిరిగి ఇచ్చే అవకాశం ● తెరపైకి వచ్చిన జస్టిస్ సుదర్శన్ రెడ్డి పేరు జట్టి కుసుమ కుమార్, విహెచ్లకు అవకాశం ఇవ్వాలంటున్న జగ్గారెడ్డి ● సీపీఐ, బీఆర్ఎస్ ఫిరాయింపు ఎమ్మెల్యేలతో కలిపి 77కు పెరగనున్న బలం ● అదనంగా ఎంఐఎం అండ కూడా లభించడంతో విజయం నల్లేరు మీద నడకే ● బీఆర్ఎస్కు నికరంగా ఉన్నది 27 మందే కావటంతో పోటీలో లేనట్టే

# ఆప్ నేతలపై తప్పుడు కేసులు పెట్టారు



- ఢిల్లీ మద్యం పాలసీ కేసును కొట్టివేసిన సీబీఐ ఎవిన్యూ కోర్టు కేసు నుంచి కేజీవాల్,సిసోడియాలను డిశ్చార్జ్ చేసిన ధర్మాసనం - సీబీఐ విచారణ తీరును కోర్టు తప్పుపట్టింది- తీర్పు వినగానే కన్నీళ్ల పర్యంతమైన మాజీ సీంఎం - ఢిల్లీలో ఇప్పుడు ఎన్నికలు పెడితే గెలుపు మాదే - బీజేపీకి 10 సీట్లు దాటితే రాజకీయాలు వదిలేస్తా ప్రధాని మోడీకి కేజీవాల్ సవాల్ కోర్టు చరిత్రాత్మక తీర్పునిచ్చిందని కీలక వ్యాఖ్యలు

# రేవంత్..

## హామీలిచ్చిన మీరే విస్మరిస్తే ఎలా

ఎన్నికల ముందు హామీలివ్వడం.. తర్వాత మాట తప్పడం కాంగ్రెస్ నేతలకు వెన్నతో పెట్టిన విద్య అని కేంద్రమంత్రి బండి సంజయ్ విమర్శించారు. యాసంగి మొదలై రెండు నెలలు గడిచినా రైతు భరోసా నిధులు జమ చేయకపోవడమేంటని ఆయన ప్రశ్నించారు.



ఈ మేరకు సీఎం రేవంత్ కు సంజయ్ బహిరంగ లేఖ రాశారు. "రైతు భరోసా ఇవ్వకుండా మోసం చేస్తున్నారు. మున్సిపల్ ఎన్నికలు అయిన వెంటనే వేస్తామని ఫిబ్రవరి 4న మిర్యాలగూడ సభలో మీరే ప్రకటించారు. మీరిచ్చిన మాటను మీరే విస్మరిస్తే ఎలా?రాష్ట్ర వ్యాప్తంగా 67 లక్షల మందికి పైగా రైతులు పెట్టుబడి సాయం కోసం ఎదురుచూస్తున్నారు. మూడో విడతతో కలిపి రూ.27 వేల కోట్ల బకాయిలివ్వాలి.

# న్యాయం చేయండి

**- నాగర్ కర్నూల్ కుమ్మెర బాధితులు డీజీపీకి విజ్ఞప్తి బాధితుల పక్షాన ఆర్ కృష్ణయ్య, జస్టిస్ ఈశ్వరయ్య, కవిత, విశారదన్ చర్చలు**



నాగర్ కర్నూల్ కుమ్మెర గ్రామం బాధితులు డిజిపి శశిధర్ రెడ్డిని కలిసి తమకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. నాగర్ కర్నూల్ జిల్లా కుమ్మెర గ్రామంలో మల్లన్న జాతర సందర్భంగా అగ్రకులాల దాడులలో రెండు నెలల పసిపాప మృతి ఘటన రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర ఆవేదనకు గురిచేస్తున్న నేపథ్యంలో, బాధిత కుటుంబానికి తక్షణ న్యాయం చేయాలని డి జి పి శశిధర్ రెడ్డిని డిమాండ్ చేశారు.

## జీఐ ఆన్ వీల్స్ బస్సులపై

# జీఐ వారసత్వ ప్రదర్శన

- టీజీఎస్ ఆర్టీసీ శ్రీకారం బస్ ప్యానెల్పై తెలంగాణ సాంస్కృతిక కళా వైభవం - కదిలే గ్యాలరీలుగా ప్రజా రవాణా జెండా ఊపి ప్రారంభించిన రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ దేవ్ వర్మ, మంత్రి పొన్నం ప్రభాకర్ టీజీఎస్ ఆర్టీసీ వీసీ, ఎండీ వై. నాగిరెడ్డి



దేశంలోనే తొలిసారిగా జీఐ ఆన్ వీల్స్ కార్యక్రమాన్ని శు క్రవారం హైదరాబాద్ లోని మహాత్మా గాంధీ బస్ స్టేషన్ (ఎంజీజీఎస్) లో జరిగిన కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ప్రారంభించారు.

# సీఎం సీటు కోల్పోయి..

## పార్టీ మారినా 'పీఠం' దక్కలేదు!



## సైనిక్ స్కూల్స్ ప్రవేశ పరీక్ష

# 2026 ఫలితాలు విడుదల



## మహిళా శిశు సంక్షేమంలో

# ఆదర్శ రాష్ట్రంగా తీర్చిదిద్దడమే లక్ష్యం



- పోషకాహార లోపాల నిర్మూలనకు ప్రత్యేక చర్యలు
- రాష్ట్రవ్యాప్తంగా విస్తరణకు సన్నాహాలు
- త్వరలో బ్రేక్ఫాస్ట్ స్కీం
- సమీక్షా సమావేశంలో మంత్రి సీతక్క

మధురనగర్ లోని మహిళా శిశు సంక్షేమ శాఖ డైరెక్టర్ కార్యాలయంలో రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖపై జిల్లా డీడబ్ల్యూఓలతో మంత్రి సీతక్క సమగ్ర సమీక్ష సమావేశం నిర్వహించారు.

# సామాజిక న్యాయం - నాడు అంబేద్కర్, నేడు మంద క్రిష్ణమాదిగ

మేకార్తి దినపత్రిక ఫిబ్రవరి 28 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.

సామాజిక మార్పు కోరే నాయకులను ఎదుర్కోలేని సందర్భంలో, విమర్శలు వ్యక్తిగత దాడులుగా మారడం కొత్త విషయం కాదుముఖ్యంగా అణగారిన వర్గాల హక్కుల కోసం పోరాడే నాయకుల విషయంలో సమాజం చూపే వివక్ష, చేసే విమర్శలు దాదాపు ఒకేలా ఉంటాయి. నాడు బాబాసాహెబ్ అంబేద్కర్ అనుభవించిన సవాళ్లే, నేడు సామాజిక ఉద్యమకారుడు మంద క్రిష్ణమాదిగ కూడా ఎదుర్కోవడం గమనార్హం. బ్రిటిష్ పాలనలో ఉన్నత కులాల నాయకత్వంలో అణగారిన కులాల గళం నలిగిపోతున్న తరుణంలో, అంబేద్కర్ ఒక స్పష్టమైన నిర్ణయానికి వచ్చారు. "అధికారం ఎక్కడ ఉందో అక్కడే హక్కులను అడగాలి" అన్నది ఆయన సిద్ధాంతం. అందుకే భారతీయ అగ్రకుల నాయకత్వం సైమన్ కమిషన్‌ను, రౌండ్ టేబుల్ కాన్ఫరెన్స్‌లను బహిష్కరించినప్పుడు, ఆయన మాత్రం వెనకడుగు వేయలేదు.బ్రిటిష్ ప్రభుత్వంతో చర్చలు జరిపి విద్యా, ఉద్యోగ అవకాశాలను సాధించడమే కాకుండా, వైస్రాయ్ కౌన్సిల్ సభ్యుడిగా 8 గంటల పని దినం వంటి కార్మిక సంక్షేమ చట్టాలను అమలు చేయించారు. అయితే, ఈ క్రమంలో ఆయనను "బ్రిటిష్ ఏజెంట్" అని, "దేశద్రోహి" అని నాటి నాయకత్వం ముద్ర వేసింది. చివరకు పూణే ఒప్పందం (1932) ద్వారా గాంధీ ప్రాణాలను కాపాడటానికి తన స్వతంత్ర నియోజకవర్గాల డిమాండ్‌ను వదులుకొని, రిజర్వ్ సీట్లకు అంగీకరించి రాజీ పడ్డారు. అంబేద్కర్ రాజ్యాంగ పరంగా హక్కులను కల్పిస్తే, ఆ హక్కుల పంపకంలో అందరికీ సమాన వాటా దక్కాలని పోరాడిన ధీశాలి మందక్రిష్ణ మాదిగ. ఎస్సీ వర్గీకరణ ద్వారా జనాభా నిష్పత్తి ప్రకారం రిజర్వేషన్లు అందాలని ఆయన మూడు దశాబ్దాలుగా సాగించిన పోరాటం అసాధారణం. చేపట్టిన ప్రతి ఉద్యమాన్ని విజయతీరాలకు చేర్చి, 100% సక్సెస్ రేట్ ఉన్న ఏకైక సామాజిక నాయకుడిగా ఆయన చరిత్రకెక్కారు. గత ఏడాది ఒక ఇంటర్వ్యూలో మంద క్రిష్ణమాదిగ అన్నట్లు "నాడు అంబేద్కర్‌ను దోపిడీ వర్గాలు బ్రిటిష్ ఏజెంట్ అంటే, నేడు హక్కుల పంపకంలో సమానత్వం అడుగుతున్న నన్ను ఎస్సీలలోని కొందరు దోపిడీదారులు బిజెపి ఏజెంట్ అంటున్నారు." ఈ విమర్శల వెనుక అసూయ, ద్వేషాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. వర్గీకరణను వ్యతిరేకిస్తున్న వర్గాల నుండి సమర్థుడైన నాయకుడు లేకపోవడం, మంద క్రిష్ణ మాదిగ ఎక్కడ అన్యాయం జరిగినా బాధితుల పక్షాన గళం విప్పడం వారిలో అసహనాన్ని కలిగిస్తోంది.మందకృష్ణ ని వ్యక్తిత్వ హననం చేయాలని చూసిన వారి అసలు స్వరూపాలు బయటపడుతూనే ఉన్నాయి. గతంలో ఆయనపై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఒక యూట్యూబ్ ఛానల్ యజమాని, చివరకు ఒక మైనర్ బాలికపై లైంగిక వేధింపుల కేసులో పట్టుబడి తన నైతికతను కోల్పోయాడు. "మీ ఉద్దేశాలు మంచివే కావచ్చు కానీ, మీ వ్యక్తిత్వాలు సరిగ్గా లేవు" అని మందకృష్ణ మాటలు అక్షర సత్యాలుగా నిలిచాయి.బాబాసాహెబ్ అంబేద్కర్



హక్కులను సాధిస్తే, మందకృష్ణ మాదిగ ఆ ఫలాలు చివరి వ్యక్తి దాకా చేరాలని పోరాడుతున్నారు. విమర్శలు, ముద్రలు వేయడం ద్వారా ఒక సత్యమైన పోరాటాన్ని ఆపలేరని చరిత్ర నిరూపించింది. అణగారిన వర్గాల కోసం రాజీలేని పోరాటం చేస్తున్న మంద క్రిష్ణపై ఎంత విషాన్ని చిమ్మినా, ఆయన సాధించిన సామాజిక విజయాన్ని ఎవరూ చెరిపివేయలేరు.

## కాకతీయ లో ఘనంగా

# జాతీయ సైన్స్ దినోత్సవం

మే కార్తి దినపత్రిక సిద్దిపేట జిల్లా రూరల్ రిపోర్టర్ పుల్లా సాగర్ ఫిబ్రవరి 28



సిద్దిపేట జిల్లా కేంద్రంలోని కాకతీయ హైస్కూల్లో ఈరోజు జాతీయ సైన్స్ దినోత్సవం పురస్కరించుకొని, విద్యార్థినీ,విద్యార్థులు,ఉపాధ్యాయులు జాతీయ సైన్స్ దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు. ఇట్టి కార్యక్రమంలో విద్యార్థినీ,విద్యార్థులు సైన్స్ ప్రాజెక్టులు చేసి,బాల శాస్త్రవేత్తలుగా మారి ఔరా!అనిపించి, అబ్రపరిచారు. సైన్స్ ప్రాజెక్టను పరిశీలించడానికి విద్యార్థుల తల్లిదండ్రులు మరియు ప్రముఖులు పాఠశాలలో విద్యార్థులు తయారుచేసిన ప్రాజెక్టులను చూసి అభినందించారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిస్మాట్ స్టేట్ జనరల్ సెక్రటరి జగ్గు మల్లారెడ్డి హాజరై మాట్లాడుతూ...నేటి బాలలే రేపటి పౌరులు,ఈరోజు చేసిన సైన్స్ పరికరాలు రేపటి శాస్త్రవేత్తలుగా మారుస్తాయని ఉద్బోధించారు. విద్యార్థులు చిన్ననాటి నుండే మహాత్ముల అడుగుజాడల్లో పయనించి, గొప్పవారిగా ఎదగాలని ఆకాంక్షించారు.ఇలాంటి కార్యక్రమాలు పాఠశాలలో నిర్వహించడం వల్ల,విద్యార్థులలోని సృజనాత్మకత బయటపడి వారిని ఉన్నతులుగా తయారు చేస్తుందన్నారు. అందుకోసం ప్రతి తల్లిదండ్రులు విద్యార్థులకు సహాయ సహకారాలు అందిస్తూ, వారిని నిరంతరం మంచి విషయాలను బోధించే, పాఠశాలలో చేర్పించాలన్నారు.ఇట్టి కార్యక్రమంలో విద్యార్థులు తయారుచేసిన సైన్స్ ప్రాజెక్టులకు నగదు బహుమతులతో పాటు మెమొంటోలను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ కవిత,ఉపాధ్యాయులు,విద్యార్థిని విద్యార్థులు,విద్యార్థుల తల్లిదండ్రులు,ప్రముఖులు ,పాల్గొన్నారు.

# సమ్మె డిమాండ్స్ పరిష్కారం కోసం లేబర్ అధికారులు స్పందించాలని ఆఫీస్ ముట్టడించిన కార్మికులు

**- మార్చి 4 వ తేదీన చర్చలకి ఆదేశించిన కోలా ప్రసాద్**

మేకార్తి దినపత్రిక కరీంనగర్ టౌన్ రిపోర్టర్, మంద జయ ప్రకాష్ రెడ్డి.ఫిబ్రవరి 28

సిఐటియు జిల్లా జిల్లా ఉపాధ్యక్షులు ఎడ్ల రమేష్,జిల్లా సహాయ కార్యదర్శి ,యూనియన్ గౌరవ అధ్యక్షులు పున్నం రవి మాట్లాడుతూ గత 12 రోజులు నుంచి సమ్మె చేస్తున్నటువంటి ఏషియన్ పెయింట్ ట్రాన్స్పోర్ట్ డ్రైవర్ల సమస్యలపై ఇంతవరకు లేబర్ అధికారులు చర్యలు తీసుకోకపోవడం వల్ల ఈరోజు కార్మిక శాఖ ఎదుట ధర్నా కార్యక్రమం నిర్వహించాం.ఐజా ప్రసాద్ గారు స్పందిస్తూ మార్చి 4 వ తేదీన చర్చలు ఉంటాయని తెలియ చేయటంతో ధర్నా కార్యక్రమం ముగించి సమ్మె డిమాండ్స్ పరిష్కారం అయ్యేవరకు పోరాటం




కొనసాగుతుందని తెలియచేశారు. ఏషియన్ పెయింట్ గోదాంలో వెంకట్ లాజిస్టిక్ మరియు దుబ్బ నాగభూషణం ట్రాన్స్పోర్ట్ ఏజెన్సీల వద్ద గత 10 సంవత్సరాల నుండి 60 మంది డ్రైవర్స్ తమ సొంత వాహనాలు పెట్టీ హమాలి లోడింగ్ అన్లోడింగ్ పనులు చేస్తున్నారు.ఈ పనులకు రూపాయి చెల్లించకుండా వెట్టిచాకిరి చేస్తున్నారు. కంపెనీ నుండి వచ్చే డ్రైవర్లకు హమాలీ చార్జీలు చెల్లించకుండా వెంకట్ లాజిస్టిక్ నాగభూషణం ట్రాన్స్పోర్ట్ ట్రాన్స్పోర్ట్ ఏజెన్సీలు మోసం చేస్తు శ్రమ దోపిడి వెట్టి చాకిరి చేస్తున్నారు.డ్రైవర్స్ వాహనాలు ద్వారా ట్రాన్స్పోర్ట్ ఏజెన్సీ లకు నెలకు ఒక వాహనం మీద రూ.2800/- కమిషన్ పొందుతూ కార్మిక చట్టాన్నిఉల్లంఘించి,కంపెనీ బెనిఫిట్స్ కార్మికులకు ఇవ్వకుండా తీరని అన్యాయానికి గురిచేస్తున్న ట్రాన్స్పోటర్స్ లను తొలగించి డ్రైవర్స్‌కే నేరుగా ఛార్జీలు చెల్లించాలని డిమాండ్ చేశారు.ఏషియన్ పెయింట్ ట్రాన్స్పోర్ట్ యజమానితో పిలిచి చర్చలు జరిపి సమ్మె విరమింపజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షులు కామల్ల మహిపాల్, కార్యదర్శి కీసర మల్లేశం, కోశాధికారి ఉత్తమల్ల వెంకటేశ్ , ఉపాధ్యక్షుడు వెంకటరెడ్డి, సహాయ కార్యదర్శి మూగ తిరుపతి, లింగంపల్లి అనిల్ ,ముచ్చర్ల రాజశేఖర్, ఏ రవి ,కే మహేష్ ఏ రమేష్ సిహెచ్ రాజేష్ విజయ్ ,వెంకటేష్ శ్రీనివాస్ నరేష్ మధు కళాధర్ శ్రీకాంత్ విజయ్ రాజు మోహన్ 60 ట్రాన్స్పోర్ట్ మంది డ్రైవర్లు పాల్గొన్నారు పాల్గొన్నార

# ఆక్స్ఫర్డ్ పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవం ...



మేకార్తి దినపత్రిక ఫిబ్రవరి 28 గంభీరావుపేట మండల రిపోర్టర్

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట ఆక్స్ఫర్డ్ పాఠశాల లో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆక్స్ఫర్డ్ పాఠశాల గంభీరావుపేటలో ఇగ్నైట్ 2కె26 లో భాగంగా విద్యార్థులు సుమారు 200 రకాల ప్రాజెక్టును తయారుచేసి ప్రదర్శించడం జరిగింది ఎయిర్ డిసాస్టర్, హిమో డయాలసిస్ లాంటి ప్రాజెక్టులే కాకుండా సైన్స్ పైన అవగాహన కల్పిస్తూ అపోహలను తొలగించే ప్రయత్నం చేశారు.ఈ కార్యక్రమంలో పిల్లల తల్లిదండ్రులు పాల్గొని తమ సంతోషాన్ని తెలియజేస్తూ విద్యార్థులను ఆశీర్వదించారు ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు సంతోష్ రెడ్డి గారు మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమాలు పిల్లల్లో మానసిక వికాసాన్ని, వివేకాన్ని, మనోబలాన్ని పెంపొందిస్తాయని ఇటువంటి కార్యక్రమాలకు విద్యార్థులను ప్రోత్సహించాలని తల్లిదండ్రులను కోరారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో సహకారాన్ని అందించిన తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సంతోష్ రెడ్డి కిషన్ పద్మజ దేవరాజు రాంప్రసాద్ బచ్చు నేవూరి కమలాకర్ రెడ్డి గారు పాల్గొన్నారు.

# అరకొర సిపిఎస్ పెన్షన్ తో బ్రతుకు భారం

- రిటైర్మెంట్ తర్వాత గుదిబండగా మారనున్న వైద్య ఆరోగ్య ఖర్చులు
- ప్రభుత్వం ఉచిత ఆరోగ్య భద్రత కల్పించాలి
- తమ జీతాలనుండి 1.5% చందా వసూలు చేయడం దారుణం
- ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లపై ప్రభుత్వ విడుదల స్పందించాలి
- తెలంగాణ రాష్ట్ర కాంట్రిబ్యూటర్ పెన్షన్ స్కీం ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కూరాకుల శ్రీనివాస్



మేకార్తి దినపత్రిక, ఫిబ్రవరి 28 పుల్ల సాగర్ సిద్దిపేట రిపోర్టర్


అరకొర సిపిఎస్ పెన్షన్ తో రిటైర్మెంట్ తర్వాత బ్రతుకు భారంగ ఉంటుందని తెలంగాణ రాష్ట్ర కాంట్రిబ్యూటర్ పెన్షన్ స్కీం ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కూరాకుల శ్రీనివాస్ అన్నారు. శనివారం సిద్దిపేట జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సిపిఎస్ విధానం వల్ల రిటైర్మెంట్ తర్వాత వచ్చే నామమాత్ర పెన్షన్ తో వృద్ధాప్యంలో పూట గడపడమే కష్టంగా మారుతుందని ఇలాంటి దుస్థితిలో రిటైర్మెంట్ తర్వాత ఎలాంటి ఉచిత ఆరోగ్య భద్రత కల్పించకుండా ప్రస్తుతం తమ జీతాల నుండి 1.5% చందా వసూలు చేయడం దారుణం అని అన్నారు. పదవి విరమణ పొందిన ఉద్యోగులకు ఉచిత ఆరోగ్య బీమా సదుపాయం కల్పిస్తామని ప్రభుత్వం హామీ ఇస్తేనే బేసిక్ పే నుండి 1.5% మొత్తాన్ని కట్ చేయడానికి రాష్ట్రంలో 2.6 లక్షల సిపిఎస్ ఉద్యోగులు సమ్మతి తెలుపుతారని తెలిపారు. సిపిఎస్ సంఘం తరపున ప్రతినిధి లేకపోవడం వల్ల సిపిఎస్ ఉద్యోగ ఉపాధ్యాయురాలు సమస్యలు ప్రభుత్వానికి తెలియడం లేదని ప్రభుత్వం వెంటనే స్పందించి ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను పరిశీలించి తగిన ఉత్తర్వులు జారీ చేయాలని డిమాండ్ చేశారు.

# మందపల్లిలో ఘనంగా పౌర హక్కుల దినోత్సవం.

**- ప్రజలందరికీ సమాన హక్కులు ఉండాలి.**

మేకార్తి దినపత్రిక ఫిబ్రవరి 28 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.

ప్రజలందరూ రాజ్యాంగం కల్పించిన హక్కుల పట్ల అవగాహన కలిగి ఉండాలని, సమాజంలో అస్పృశ్యత నివారణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సిద్దిపేట ఇన్‌స్పెక్టర్లు పిలుపునిచ్చారు. శనివారం సిద్దిపేట జిల్లా పరిధిలోని మందపల్లి



గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద పౌర హక్కుల దినోత్సవం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిద్దిపేట టూ టౌన్ ఇన్‌స్పెక్టర్ హాజరై మాట్లాడారు. గ్రామంలో కుల వివక్షకు తావు లేకుండా, అందరూ సోదరభావంతో మెలగాలని సూచించారు. చట్టాల పట్ల అవగాహన కలిగి ఉండటం వల్ల నేరాలను అదుపు చేయవచ్చని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులు:వి. కరుణాకర్ (జీపీఓ, మందపల్లి) భవానీ (పంచాయతీ కార్యదర్శి) బర్రె కిష్టయ్య (ఉప సర్పంచ్) గ్రామ వార్డు సభ్యులు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# దుబ్బాక. ఆసుపత్రి సూపర్డెంట్ పై దాడి నీ ఖండించిన అఖిల పక్ష నాయకులు

మేకార్తి దినపత్రిక ఫిబ్రవరి 28. సిద్దిపేట జిల్లా ఇంచార్జ్ పాపని స్వామి ప్రతినిధి.

సిద్దిపేట జిల్లా దుబ్బాక మున్సిపాలిటీ 100 పడకల ఆసుపత్రి సూపర్డెంట్ పై దాడిని ఖండించిన అఖిలపక్షం నాయకులు టీ న్యూస్ ప్రతినిధి పైన స్థానిక శాసనసభ్యులు చట్టపరమైన చర్యలకు కృషి చేయాలి. దుబ్బాక 100 పడకల ఆసుపత్రి సూపర్డెంట్ పై దాడి ఏమైనా చర్య అని అఖిలపక్షం నాయకులు అన్నారు. శనివారం రోజు దుబ్బాక పట్టణంలో అఖిలపక్షం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ దుబ్బాక 100 పడకల ఆసుపత్రిని అనేక రకాలైన అత్యవసర సేవలు అందిస్తూ ఈ ప్రాంత ప్రజలకు అనేక రకాలైన వైద్య సేవలు అందిస్తూ ఈ ప్రాంతంలో ప్రాణదాతగా పనిచేస్తుంది సూపర్ డెంట్ హేమరాజ్ సింగ్ పై వ్యక్తిగత కక్ష పెంచుకొని దాడులు చేస్తున్న వారిపై కఠినమైన చర్యలు తీసుకోవాలని వారు కోరారు. దుబ్బాక వంద పడకల ఆసుపత్రిలో అనేక ఎక్యుమెంట్స్ లేకున్నా 24/7 సర్వీస్ అందించే వైద్యులు లేకున్నా సూపర్డెంట్ గారు అత్యవసర సేవలు అందిస్తున్నారు. ఇట్టి దాడి విషయంలో. వంద పడకల ఆసుపత్రి చైర్మన్ గా ఉన్న దుబ్బాక శాసనసభ్యులు. కఠినంగా వ్యవహరించి టీ న్యూస్ ప్రతినిధి పైన చట్టపరమైన చర్యలు తీసుకునేలా కృషి చేయాలని. ఇట్టి విషయాన్ని జర్నలిస్టు జిల్లా అధ్యక్షుడు. రంగాచారి గారి దృష్టి కూడా తీసుకెళ్లామని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా



అధికార ప్రతినిధి మచ్చ శ్రీనివాస్ దుబ్బాక మున్సిపాలిటీ 14వ వార్డ్ కౌన్సిలర్ తునికి సురేష్. బిజెపి పట్టణ అధ్యక్షుడు. దొర గళ్ళ .శ్రీకాంత్ బిజెపి రెండో వార్డ్ కౌన్సిలర్. గంభీర్ పూర్ కనకరాజు. సుంకు ప్రవీణ్. నక్క బాల వెంకన్న. అవును దుంపలపల్లి రవీందర్. రమేష్ రెడ్డి .పల్లె మనోజ్. మల్లుగారి. రమణారెడ్డి. ఆకుల నరేష్. ఎల్లం గారి లింగారెడ్డి.

# రైతు భరోసా అందేదెప్పుడు

మేకార్తి దినపత్రిక, ఫిబ్రవరి 28 చందుర్తి మండల రిపోర్టర్



ఆచరణ సాధ్యం కానీ హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను నట్టేట ముంచుతుందని మాజీ ఎంపీపీ చిలుక పెంటయ్య అన్నారు. శనివారం స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో మండల రైతు సంఘం ఆధ్వర్యంలో వినతిపత్రం అందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవి సమీపిస్తున్న నేపథ్యంలో రైతులకు వెంటనే శ్రీ పాద ఎల్లం పల్లి కాలువల ద్వారా నీళ్ల ఇచ్చి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఓవైపు రైతు భరోసా, మరోవైపు సాగునీటిని అందించడంలో కాంగ్రెస్ పార్టీ పూర్తిగా విఫలమైందని ఆవేదన వ్యక్తం చేశారు. పంట పొలాలు ఎదుగుదల నేపథ్యంలో నీరు అందించక రైతులను ఇబ్బంది చేస్తున్న రేవంత్ సర్కార్ డైవర్షన్ పాలిటిక్స్ తో ఇబ్బందులకు గురి చేస్తుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో రైతు సంక్షేమ సంఘం గ్రామ శాఖ అధ్యక్షులు మ్రరి రాజు, మోత్కుపల్లి దేవయ్య,ఎండీ సమీర్, మ్రరి చిన్నరాజు, రవీందర్ రెడ్డి, పోతరాజు తిరుపతి,ముద్గంపెల్లి రాములు, బొల్లు వెంకటి, లింగంపల్లి అంజయ్య ,మ్రరి రాములు, కొమ్ము రమేష్,తర్రే శంకర్, మల్లయ్య తదితర రైతులు పాల్గొన్నారు.

# ఏండ్లు గడిచిన రోడ్డు వేయరా?

**- తిరుమల్ నగర్ ప్రజల బాధలు పట్టించుకోని మున్సిపల్ అధికారులు, ప్రజా ప్రతినిధులు**

**- మున్సిపల్ మొదటి సమావేశంలోనే తిరుమలనగర్ రోడ్డుకు నిధులు కేటాయించాలి**

**- సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు పైడిపల్లి రాజు**



కరీంనగర్ నగరంలోని 40వ డివిజన్ లోని తిరుమల నగర్ నుండి కట్ట రాంపూర్, హనుమాన్ నగర్ వెళ్లే రహదారి గతకొన్ని సంవత్సరాలుగా తవ్వి వదిలేయడం ద్వారా వాహనాలు, పాదాచారులు నడవలేని దుస్థితిలో ఉన్నారని దీనిని బాగు చేయడంలో మున్సిపల్ అధికారులు పూర్తిగా విఫలం చెందారని పైడిపల్లి రాజు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పైడిపల్లి రాజుమాట్లాడుతూ కరీంనగర్ నగరంలో పైన పటారం లోన లోటారంలాగా రోడ్లు నిర్మాణం జరుగుతుందని ప్రధాన రహదారులను బాగు చేస్తున్నారు తప్ప అంతర్గత రహదారులను పట్టించుకునే నాధుడే కరువైందని ఆరోపించారు. నూతనంగా ఎన్నికైన మేయర్ పెండింగ్లో మధ్యలో నగరంలో నిలిచిపోయిన రహదారుల నిర్మాణానికి నిధులు కేటాయించి త్వరితగతిన పనులు ప్రారంభించాలని ఆయన కోరారు. రోడ్ తవ్వి సంవత్సరాలైనా పెండింగ్లో ఉన్న తిరుమల నగర్ రోడ్డు పనులు వెంటనే ప్రారంభించాలన్నారు. కరీంనగర్ నగరంలోఅద్వానంగా ఉన్న రహదారులను మరమ్మత్తులు చేపించడంలో మున్సిపల్ అధికారులు ఘోరంగా విఫలమయ్యారని ఇంత అద్వానంగా ఉన్న రోడ్డును బాగు చేపించడంలో కమిషనర్ నిర్లక్ష్యం వహించడం సిగ్గుచేటు అన్నారు. స్మార్ట్ సిటీలో నిధులు వందల కోట్లు ఇచ్చామని రోడ్డు వేస్తామని ప్రజలకు అబద్ధపు మాటలు చెప్పి కాలయాపన చేశారని ప్రజాప్రతినిధులు దీనిని ఏమాత్రం పట్టించుకోకపోవడం సిగ్గుచేటు విమర్శించారు. కరీంనగర్ నగరంలో చాలా వీధుల్లో ఇలాంటి దుస్థితి ఉందని ఇది మచ్చుకేనని మున్సిపల్ అధికారులు ఇంత నిర్లక్ష్యంగా రహదారులపై వ్యవరించడం దారుణమని అన్నారు. రోడ్లు సరిగా లేకపోవడం వల్ల వాహనదారులు ప్రమాదాలకు గురై రోజుకుకొక్కరు ఆసుపత్రి పాలవుతున్నారని, గుంతలు ఉండడంతో రహదారి ఏర్పడక రాత్రి వేళల్లో తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఆక్రోషశీ వ్యక్తం చేశారు. గతంలో స్మార్ట్ సిటీ పనుల్లో కోట్ల రూపాయల అవినీతి జరిగిందని దీనిపై ప్రభుత్వశీ సమగ్ర విచారణ జరిపించి దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో నగరంలోని ప్రజలతో మున్సిపల్ కార్యాలయం ముందు ఆందోళన చేస్తామని పైడిపల్లి రాజు హెచ్చరించారు.

## శ్రీ సరస్వతి శిశు మందిర్ జమ్మికుంటలో నేషనల్ సైన్స్ డే వేడుకలు ఘనంగా జరిగినది.

మేకార్తి దినపత్రిక కరీంనగర్ రూరల్ విజయ్ మోహన్ రెడ్డి ఫిబ్రవరి 28



తేదీ 28 02 2026 శనివారం రోజున శ్రీ సరస్వతీ శిశు మందిర్ జమ్మికుంటలో నేషనల్ సైన్స్ డే సందర్భంగా విద్యార్థులు వివిధ రకాలైన ఎగ్జిబిట్స్ ప్రదర్శించారు,ఎక్స్పరిమెంట్స్ చేయడం జరిగింది. అలాగే విద్యార్థులు సైన్స్ యొక్క ఉపయోగాలు మరియు సివి రామన్ గురించి ఉపన్యాసాలు ఇచ్చారు. విద్యార్థులలో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించాలనే సంకల్పంతో సరస్వతీ శిశు మందిరాలు నిర్వహించబడుతున్నాయి. ఈ సరస్వతీ శిశు మందిర్ లో చదువుతోపాటు సంస్కారాలు అందించడం జరుగుతుంది. చిన్ననాటి నుండే విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించి తద్వారా దేశ భవిష్యత్తుకు ఉపయోగపడే మంచి సైంటిస్టులుగా ఎదగాలనే సంకల్పంతో ఇలాంటి విజ్ఞాన ప్రదర్శనలు పాఠశాలలో నిర్వహించడం జరుగుతుంది.ఈ కార్యక్రమంలో శ్రీ తేళ్ల రాజమౌళి గారు, శ్రీ ఆకుల రాజేందర్ గారు, శ్రీ దాసరి రవీందర్ గారు, పాఠశాల ప్రధానాచార్యులు శ్రీ గుడికందుల సుదర్శన్ గారు ఆచార్యులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా నేషనల్ సైన్స్ డే వేడుకలు....



మేకార్తి దినపత్రిక ఫిబ్రవరి 28 గంభీరావుపేట మండల రిపోర్టర్

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ మరియు పీజీ కళాశాలలో ఈరోజు జాతీయ విజ్ఞాన దినోత్సవంను కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ వి. విజయలక్ష్మి గారి అధ్యక్షతన, ఫిజికల్ సైన్స్,లైఫ్ సైన్స్ మరియు కంప్యూటర్ సైన్స్ వారి ఆధ్వర్యంలో జాతీయ విజ్ఞాన దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రిన్సిపాల్ గారు మాట్లాడుతూ సివి రామన్ కనిపెట్టిన రామన్ ఎఫెక్ట్ వల్ల ఈరోజు మనం సైన్స్ డే ని నిర్వహించుకుంటున్నాం. అతని యొక్క జీవితం సైన్స్ పట్ల ఉత్సాహం కలిగి ఉండి,నూతన ఆవిష్కరణ కర్తలుగా మారి, శాస్త్రీయ పరిశోధన వైపు అడుగులు వేస్తూ శాస్త్రీయ రంగానికి ఉపయోగపడాలని, 2026వ సంవత్సరము నేపథ్యంలో కేటలైజింగ్ వికసిత్ భారత్ లో భాగంగా " ఉమెన్ ఇన్ సైన్స్ " ద్వారా స్త్రీల యొక్క సేవ ఉండాలని, సైన్స్ పై అభిలాషను కలిగి ఉండాలని పిలుపునిచ్చారు. ఈ సైన్స్ డే పురస్కరించుకొని విద్యార్థులు ప్రదర్శించిన మోడల్స్,పోస్టర్, రంగోలి, పి.పి. టి.లను ప్రిన్సిపాల్ చూసి విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్.పి.ఓ. పాక ధర్మపురి, టాస్క్ కోఆర్డినేటర్ డాక్టర్ జె.శ్రావణ్ కుమార్,స్కాలర్షిప్ కోఆర్డినేటర్ డాక్టర్. ఎన్. ఆది విష్ణు, కోఆర్డినేటర్ వి.వాణి, డాక్టర్. కె.వి.బిక్షమయ్య, మనోహర్, శ్రీనివాస్ సుచరణ్, కృష్ణ ప్రసాద్, మహేష్, జగన్నాథం, రవీందర్, దీపికా, భార్గవి, శంకర్, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్, అధ్యాపక, అధ్యాపకేతర బృందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొని కార్యక్రమం విజయవంతం చేశారు.

## సిద్దిపేట పట్టణం బాలాజీ లాడ్జిలో దళిత సంఘాల నాయకుల సమావేశం..



సిద్దిపేట మున్సిపాలిటీ 37వ వార్డు మరియు 19వ వార్డు రిజర్వేషన్లను యధావిధిగా ఎస్సీలకు కేటాయిస్తూ అదనంగా సిద్దిపేట మున్సిపాలిటీలో ఎస్సీల రిజర్వేషన్ ప్రకారం అదనంగా మరో 05 వార్డులను కేటాయించాలని,

స్థానిక సిద్దిపేట పట్టణం అంబేద్కర్ నగర్ బాలాజీ లాడ్జిలో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది..ఈ సమావేశంలో సిద్దిపేట మున్సిపాలిటీ ఏర్పడినప్పటి నుండి నేటి వరకు ఎస్సీల రిజర్వేషన్ లు చట్ట ప్రకారంగా వార్డులు కేటాయించక పోవడం పై ఎస్సీ చైర్మన్ ను కేటాయించక పోవడంపై దళితులకు జరుగుతున్న అన్యాయాలపై చర్చించుకోవడం జరిగింది మిగతా విషయాలపై సమీక్ష నిర్వహించి భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తామని దళిత సంఘాల నాయకులు పిలుపునివ్వడం జరిగింది. ఈ సమావేశంలో ఎంఎస్పి సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు పేర్క పరశురామ్, మాలమహానాడు సిద్దిపేట జిల్లా అధ్యక్షులు జంజీరపు ఎల్లేష్, ఎమ్మార్పీఎస్ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు ముక్కపల్లి రాజు,మాలమహానాడు జిల్లాజేరిపోతుల లక్ష్మణ్, సీనియర్ నాయకులు జక్కుల

## రోడ్ ప్రమాదం లో వ్యక్తి మృతి

మేకార్తీ దీనపత్రిక కరీంనగర్ రూరల్ విజయ్ మోహన్ రెడ్డి ఫిబ్రవరి 28



కరీంనగర్ శ్రీరామ కాలనీ వాస్తవ్యడు. నర్సయ్య జెర్రిపోతుల గారికి నిన్న సాయంత్రం కరీంనగర్ శివారు సిరిసిల్ల బైపాస్ రోడ్ వద్ధ పంది అడ్డం రావడం వల్ల ఆక్సిడెంట్ జరిగింది విధినిర్వహణ లో వున్న కానిస్టేబుల్ రాజకుమార్ మరియు భూపాల్ రెడ్డి. చికిత్స కొరకు గవర్నమెంట్ హాస్పిటల్ కరీంనగర్ లో చర్పించి కుటుంబ సబ్యలకు సమాచారం ఇచినారు.కానీ తలకుతీవ్ర గాయం కావడం వల్ల ఈ ఉదయం పరమపదించినారు.ప్రతి పౌరుడు కూడా హెల్మెట్ దరిస్తె సురక్షితంగా ఉంటారని విధి నిర్వహణలో వున్నా పోలీసులు విన్నవించారు.

## మంద కృష్ణన్న పోరాటం - కర్ల లలితమ్మకు ప్రభుత్వ ఉద్యోగం





మేకార్తి దినపత్రిక ఫిబ్రవరి 28 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.

కోదాడ పట్టణానికి చెందిన మాదిగ యువకుడు కర్ల రాజేష్ లాకప్ డెత్ గురైన నేపథ్యంలో ఎమ్మార్పీఎస్ అధినేత పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ గత 100 రోజులుగా అనేక దశల వారీగా నడిపిన ఉద్యమ ఫలితంగా అలాగే రాజ్యాంగబద్ధంగా ఉన్న అనేక వ్యవస్థలను కదిలించిన ఫలితంగా కర్ల లలితమ్మ కి ప్రభుత్వ ఉద్యోగం లభించింది. కోదాడ ఆర్డిఓ సూర్యనారాయణ మరియు ఎస్సీ డిప్యూటీ డెరైక్టర్ దయానందరాణి , తహసిల్దార్ వజిడ్ అలీ " కర్ల లలితమ్మ " కి ఎమ్మార్పీఎస్ నాయకుల సమక్షంలో ఉద్యోగ నియామక పత్రం అందజేశారు.కర్ల లలితమ్మ కి షెడ్యూల్డు కులాల అభివృద్ధి శాఖలో ఉద్యోగం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా కర్ల లలితమ్మ ఎమ్మార్పీఎస్ అధినేత " మంద కృష్ణ మాదిగ " కి కృతజ్ఞతలు తెలిపారు.ఉద్యోగ నియామకం పత్రం అందించిన ఆర్డీవో, ఎస్సీ డిడి, తహసిల్దార్ కు ధన్యవాదాలు తెలిపారు.

## ఇందిరమ్మ ఇళ్లు గృహా ప్రవేశంలో పాల్గొన్న . కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ చెరుకు శ్రీనివాస్ రెడ్డి .



మెకార్తి దినపత్రిక 28.సిద్దిపేట జిల్లా ఇంచార్జ్ పాపని స్వామి ప్రతినిధి.

సిద్దిపేట జిల్లా తొగుట మండలంలోని జెప్తి లింగారెడ్డిపల్లె గ్రామంలో యెన్నం నాగవ్వ కిష్టారెడ్డి గారి నూతన ఇందిరమ్మ ఇళ్లు ప్రారంభోత్సవ కార్యక్రమంలో దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ చెరుకు శ్రీనివాస్ రెడ్డి పాల్గొని నాగవ్వ కిష్టారెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి మిఠాయిలు పంచుకున్నారు అనంతరం వారు మాట్లాడుతూ నాడు నేడు పేదవాడికి ఇళ్లు అందించడమే మా ప్రజా పాలన లక్ష్యం అని విడతలవారీగా నియోజకవర్గంలో ఇల్లు లేని పేదవాడు లేకుండా చూడటమే నా కర్తవ్యం అని అన్నారు తెలియజేశారు. కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ గాంధారి నరేందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ చెరుకు విజయ్ రెడ్డి (అమర్),మండల పార్టీ అధ్యక్షులు అక్కం స్వామి,సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు పిట్ల సత్తయ్య, గౌరవ సర్పంచ్లు కనకయ్య, పాగల శోభా కొండల్ రెడ్డి,గొడుగు జయమ్మ నర్సింలు,ఆత్మ కమిటీ డైరెక్టర్లు ప్రవీణ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు బిక్షపతి,చందా సత్తయ్య,గ్రామ పార్టీ అధ్యక్షులు కొండల్ రెడ్డి, సీనియర్ నాయకులు యేన్నం భూపాల్ రెడ్డి,బుస నిరంజన్ రెడ్డి,పంది రాజు, బండారు రమేష్ గౌడ్,సోలిపేట ప్రసాద్ రెడ్డి,బక్కన్న గారి సంపత్ రెడ్డి, మహ్మద్ షఫీ,స్వామి గౌడ్,చందా రవి,బాలరాజు,తిరుమలూ ఆంజనేయులు,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీవాణి స్కూల్ విద్యా వైజ్ఞానిక ప్రదర్శన

మేకార్తి దినపత్రిక, ఫిబ్రవరి 28 ముస్తాబాద్




రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ లోఈరోజు జాతీయ సైన్స్ దినోత్సవం పురస్కరించుకొని శ్రీవాణి స్కూల్ ముస్తాబాదులో విద్యార్థినీ విద్యార్థులు వివిధ రకాల ప్రాజెక్టులతో అలరించారు ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ మా పాఠశాలలో ప్రతి సంవత్సరం సైన్స్ దినోత్సవం ఫిబ్రవరి 28 సర్ సీవీ రామన్ రామన్ ఎఫెక్ట్ కనుకొన్న రోజు జాతీయ సైన్స్ దినోత్సవం జరుపుకోవాలని ఉంది అన్నారు మా పాఠశాల లో విద్యార్థుల యొక్క ప్రతిభ వెలికి తీసేందుకు సైన్స్ వేర్ నిర్వహించడం జరుగుతుంది విద్యార్థులు ట్రాఫిక్ సింగ్నల్, ఆధునిక వ్యవసాయం, వ్యర్థ పదార్థాలను కరెంటు తయారీ, గాలి తో కరెంటు

# గ్రీన్ సెల్ఫీ పాయింట్ తో ఘనంగా సైన్స్ దినోత్సవ వేడుకలు






మేకార్తి దినపత్రిక, ఫిబ్రవరి 28 రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాపర్ బండారి నాగరాజు

జిల్లాలో జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు మా పాఠశాలలో అత్యంత ఉత్సాహభరితంగా, సృజనాత్మక వాతావరణంలో ఘనంగా నిర్వహించబడ్డాయి. విద్యార్థుల వైజ్ఞానిక ప్రతిభకు వేదికగా మారిన ఈ కార్యక్రమం అందరి ప్రశంసలను అందుకుంది అని పాఠశాల ప్రధానోపాధ్యాయులు చింతపల్లి వెంకటేశ్వరరావు తెలియజేశారు

ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా జిల్లా సైన్స్ అధికారి పాముల దేవయ్య విచ్చేసి, విద్యార్థులు రూపొందించిన 40కి పైగా వైజ్ఞానిక నమూనాలను సమగ్రంగా పరిశీలించారు. ప్రతి ప్రదర్శన వెనుక ఉన్న ఆలోచన, సమస్య పరిష్కార దృక్పథాన్ని అభినందిస్తూ, గ్రామీణ విద్యార్థులు కూడా జాతీయ స్థాయిలో మెరుగైన ప్రతిభ చూపగలరని ప్రశంసించారు. జాతీయ స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలో విజయం సాధించిన విద్యార్థులకు అగస్త్య ఫౌండేషన్ సిరిసిల్ల జిల్లా కన్వీనర్లు బహుమతులు అందజేశారు. విద్యార్థులను ఆవిష్కరణల దిశగా ప్రోత్సహించిన ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులను సన్మానించడం కార్యక్రమానికి ప్రత్యేక గౌరవాన్ని తీసుకువచ్చింది.

జిల్లా సైన్స్ అధికారి తన ప్రసంగంలో, "విద్యార్థులు పాఠశాల దశ నుంచే శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించుకుని, పరిశోధనా మనస్తత్వంతో ముందుకు సాగితేనే భవిష్యత్ భారత దేశ అభివృద్ధికి తోడ్పడగలరు" అని పేర్కొన్నారు. పాఠశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన గ్రీన్ సెల్ఫీ పాయింట్ విద్యార్థులను విశేషంగా ఆకట్టుకుంది. అదేవిధంగా ఏ. పి .జె . అబ్దుల్ కలాం మరియు సి. వి. రమణ కట్‌ఔట్లు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. విద్యార్థులు ఉత్సాహంగా సెల్ఫీలు దిగుతూ శాస్త్రవేత్తల పట్ల గౌరవాన్ని వ్యక్తపరిచారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ వేడుకలు పాఠశాలలో శాస్త్రస్ఫూర్తిని మరింత బలపరిచాయి. పాఠశాల ప్రధానోపాధ్యాయులు చింతపల్లి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ అనేక రకాల కార్యక్రమాల్లో నేను బిజీగా ఉన్నప్పటికిని మరి ఇట్టి కార్యక్రమాన్ని దిగ్విజయం చేయడంలో కృతకృతులైనటువంటి ఉపాధ్యాయులందరికీ అభినందనలు తెలియజేశారు ఇట్టి కార్యక్రమంలో ఉపాధ్యాయులు అగస్త్య ఫౌండేషన్ జిల్లా కోఆర్డినేటర్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ఖమ్మం వెళ్తున్న తీన్మార్ మల్లన్న కి సూర్యాపేటలో ఘన స్వాగతం

మేకార్తి దినపత్రిక ఫిబ్రవరి 28 ఖమ్మం



ఇండ్లు కోల్పోయిన బాధితులను పరామర్శించడంతో పాటు, ఈ ఘటన వెనుక ఎవరున్నారు అన్న విషయాన్ని అధికారులకు వివరించు దానికి వెళుతున్న తీన్మార్ మల్లన్న గారికి సూర్యాపేటలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఉమ్మడి నల్గొండ జిల్లా ఇంచార్జ్ వట్టే జానయ్య యాదవ్ ఆధ్వర్యంలో జిల్లా నాయకులు, మండల స్థాయి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరై పూలమాలలతో ఆత్మీయ స్వాగతం తెలిపారు. బాధితులకు న్యాయం జరిగే వరకు పార్టీ అండగా నిలుస్తుందని, ఘటనపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని నాయకులు డిమాండ్ చేశారు కార్యక్రమంలో పలువురు జిల్లా నాయకులు పాల్గొన్నారు.

# ఆకునూరి మురళి అసభ్యంగా వ్యాఖ్యలు ఉపసంహరించుకోవాలి

– ఎల్లమ్మల లక్ష్మణ్ గౌడ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి



మేకార్తి దినపత్రిక, ఫిబ్రవరి 28 ముస్తాబాద్

ఉపాధ్యాయుల వేతనాలపై ఉపాధ్యాయుల ఆత్మ గౌరవాన్ని కించపరిచే వ్యాఖ్యలను చేసిన ఆకునూరి మురళి గారు తన వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలీ:-- బహుజన క్లాస్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి ఎల్లమ్మల లక్ష్మణ్ గౌడ్ డిమాండ్లిబహుజన క్లాస్ టీచర్స్అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎల్లమ్మ ల లక్ష్మణ్ గౌడ్, సిరిసిల్ల లో మాట్లాడుతూ విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి ఉపాధ్యాయుల ఆత్మ గౌరవాన్ని కించపరిచే విధంగా ఉపాధ్యాయ వేతనాలు ఎక్కువగా ఉన్నాయని నివేదిక ఇచ్చినారు. ఉపాధ్యాయ వేతనాలు తగ్గించాలని విద్యా కమిషన్ నివేదికలో తెలపడం ఉపాధ్యాయుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే విధంగా ఉందని తెలిపారు. ఉపాధ్యాయుల వేతనాలను శాస్త్రీయంగా ఆలోచించి పెరుగుతున్న ధరలు జీవన ప్రమాణాల కనుగుణంగా పిఆర్సి కమిషన్ వేతనాలు నిర్ణయిస్తుందని కానీ విద్యా కమిషన్ చైర్మన్ గారు అత్యుత్సాహంతో విద్యా ప్రమాణాల నాణ్యత పెంపు కోసము సలహాలు సూచనలు ఇవ్వాల్సిందిగా పోయి ఉపాధ్యాయుల వేతనాల నిర్ణయం కోసం ఉన్న పిఆర్సి కమిషన్ కమిటీని కాదని వేతనాలను తగ్గించాలని తెల్పడం విడ్డూరంగా ఉందని విద్యా కమిషన్ సిఫారసులు ప్రభుత్వ పాఠశాలలను మూసివేసే విధంగా బడుగు బలహీన వర్గాల పిల్లలను విద్యకు దూరం చేసే విధంగా ప్రభుత్వ విద్య అందనీ ద్రాక్షగా మార నున్నాయని తెలిపారు ఇట్టి కార్యక్రమంలో బహుజన క్లాస్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వికృతి లక్ష్మీనారాయణ రాష్ట్ర కార్యదర్శి బండారి మల్లేశం జిల్లా అధ్యక్షులు పులి రామ్ గోపాల్ గౌడ్ జిల్లా కార్యదర్శి ఇటికాల సుధాకర్ జిల్లా అసోసియేట్ అధ్యక్షులు తాటికొండ కృష్ణ హరి వనపర్తి మల్లేశం శ్రీనివాస్ రాజు రాజన్నరాజేశం దేవదాస్ తదితరులు పాల్గొన్నారులి

ఎల్లమ్మల లక్ష్మణ్ గౌడ్,. బిసిటిఏ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిలి

# జనగామలో కాటమయ్య రక్షణ కిట్ పథకం ప్రారంభం

మేకార్తి దినపత్రిక ఫిబ్రవరి 28 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.



జనగామలో నిర్వహించిన కాటమయ్య రక్షణ కిట్ పథకం ప్రారంభోత్సవ కార్యక్రమంలో, భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి , జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి, మరియు జనగామ నియోజకవర్గ ఇంచార్జ్ కొమ్మూరి ప్రతాప్ రెడ్డి కలిసి కల్లుగీత కార్మికులకు కిట్లను పంపిణీ చేయడం జరిగినది.

# పుట్టినరోజు వేడుకలు.



చేతిరెడ్డి రజిని సందీప్ రెడ్డి దంపతుల కుమారుడు చేతి రెడ్డి రుత్విక్ రెడ్డి హైదరాబాదు ప్రవేట్ కళాశాలలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం విద్యాభ్యాసం చేయుచున్నాడు. తన కుమారుడు రుత్విక్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా ప్రైవేట్ కళాశాలకు వెళ్లి రుత్విక్ రెడ్డికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపి, కేక్ కట్ చేసి పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించిన చెతిరెడ్డి రజిని సందీప్ రెడ్డి దంపతులు. ఈ కార్యక్రమంలో చెతిరెడ్డి రుత్విక్ రెడ్డి చెల్లెలు కూడా పాల్గొనడం జరిగినది.

# శ్రీ సరస్వతి శిశు మందిర్ జమ్మికుంటలో నేషనల్ సైన్స్ డే వేడుకలు ఘనంగా.

మేకార్తి దినపత్రిక కరీంనగర్ రూరల్ విజయ్ మోహన్ రెడ్డి ఫిబ్రవరి 28

తేదీ 28 02 2026 శనివారం రోజున శ్రీ సరస్వతీ శిశు మందిర్ జమ్మికుంటలో నేషనల్ సైన్స్ డే సందర్భంగా విద్యార్థులు వివిధ రకాలైన ఎగ్జిబిట్స్ ప్రదర్శించారు,ఎక్స్పరిమెంట్స్ చేయడం జరిగింది. అలాగే విద్యార్థులు సైన్స్ యొక్క ఉపయోగాలు మరియు సివి రామన్ గురించి ఉపన్యాసాలు ఇచ్చారు. విద్యార్థులలో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించాలనే సంకల్పంతో సరస్వతీ శిశు మందిరాలు నిర్వహించబడుతున్నాయి. ఈ సరస్వతీ శిశు మందిర్ లో చదువుతోపాటు సంస్కారాలు అందించడం జరుగుతుంది. చిన్ననాటి నుండే విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించి తద్వారా దేశ భవిష్యత్తుకు ఉపయోగపడే మంచి సైంటిస్టులుగా ఎదగాలనే సంకల్పంతో ఇలాంటి విజ్ఞాన ప్రదర్శనలు పాఠశాలలో నిర్వహించడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో శ్రీ తేళ్ల రాజమౌళి గారు, శ్రీ ఆకుల రాజేందర్ గారు, శ్రీ దాసరి రవీందర్ గారు, పాఠశాల ప్రధానాచార్యులు శ్రీ



గుడికందుల సుదర్శన్ గారు ఆచార్యులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# సిద్దిపేట పట్టణం బాలాజీ లాడ్జిలో దళిత సంఘాల నాయకుల సమావేశం..

మేకార్తి దినపత్రిక ఫిబ్రవరి 28 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.




సిద్దిపేట మున్సిపాలిటీ 37వ వార్డు మరియు 19వ వార్డు రిజర్వేషన్లను యధావిధిగా ఎస్సీలకు కేటాయిస్తూ అదనంగా సిద్దిపేట మున్సిపాలిటీలో ఎస్సీల రిజర్వేషన్ ప్రకారం అదనంగా మరో 05 వార్డులను కేటాయించాలని,

స్థానిక సిద్దిపేట పట్టణం అంబేద్కర్ నగర్ బాలాజీ లాడ్జిలో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది..ఈ సమావేశంలో సిద్దిపేట మున్సిపాలిటీ ఏర్పడినప్పటి నుండి నేటి వరకు ఎస్సీల రిజర్వేషన్ లు చట్ట ప్రకారంగా వార్డులు కేటాయించక పోవడం పై ఎస్సీ చైర్మన్ ను కేటాయించక పోవడంపై దళితులకు జరుగుతున్న అన్యాయాలపై చర్చించుకోవడం జరిగింది మిగతా విషయాలపై సమీక్ష నిర్వహించి భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తామని దళిత సంఘాల నాయకులు పిలుపునివ్వడం జరిగింది. ఈ సమావేశంలో ఎంఎస్పి సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు పేర్క పరశురామ్, మాలమహానాడు సిద్దిపేట జిల్లా అధ్యక్షులు జంజీరపు ఎల్లేష్, ఎమ్మార్పీఎస్ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు ముక్కపల్లి రాజు,జేరిపోతుల లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ కరినగర్ 100 సంవత్సరాల ఆర్ఎస్ఎస్ ప్రయాణానికి ఆధారం నిత్య శాఖ.

మేకార్తి దినపత్రిక కరీంనగర్ టౌన్ రిపోర్టర్, మంద జయ ప్రకాష్ రెడ్డి,ఫిబ్రవరి 28

ఆర్ఎస్ఎస్ సాధించిన, సాధిస్తున్న సమస్త విజయాలకు మూలం నిత్య శాఖ, ఆర్ఎస్ఎస్ తయారు చేసే కొట్లాదిమంది కార్యకర్తల తయారీ కర్మాగారం నిత్యశాఖ, అందుకే ఆర్ఎస్ఎస్ అధినేత పూజనీయ సర్ సంఘ్ చాలక్ జీ పదే పదే చెప్తూ ఉంటారు "సంఘం అంటే శాఖ శాఖ అంటే సంఘం" అని. అలా కరినగర్ నగరం లో ఉన్న అన్నీ బస్తీలలో జరుగుతున్న శాఖలన్నీ ఒకచోట కలిసే మహాద్భుత దృశ్యం "కరినగర్ నగర శాఖల సంగమం" మార్చి, 1 ఉదయం 7.00 కి గిద్ద పేరుమండ్ల దేవస్తానం మైదానం లో, కరినగర్ హిందువులందరికి ఇదే మా




ఆహ్వానం. నాకు ఆర్ఎస్ఎస్ అంటే ఇష్టం అని చెప్పేవాళ్ళు, నమస్తే సదా వత్సలే అని రింగ్టోన్ పెట్టుకున్నవారు, సోషల్ మీడియా లో ఆర్ఎస్ఎస్ వేడియోలను పోస్ట్ చేస్తున్నవారు, ఆర్ఎస్ఎస్ భావాల పట్ల మద్దతు గా నిలుస్తున్నవారు.. ఇలా ఎంతోమంది ఆర్ఎస్ఎస్ తో కలవకుండానే దూరంగా ఉండి మద్దతు ఇస్తున్నారు. అలాంటి వారందరికీ ఇదే మా ఆహ్వానం.. రండి ఒక్కసారి శాఖ యొక్క పరిచయం చేసుకోండి, ఇన్ని సంవత్సరాల జీవితం లో మీరు ఏం కోల్పోయారో తెలుస్తుంది, ఇక మిగిలిన జీవితం అంతా మీరు ఏమి చేయాలో తెలుస్తుంది. ఆర్ఎస్ఎస్ ను విమర్శించే వాళ్ళు, ఆర్ఎస్ఎస్ సిద్ధాంతాన్ని వ్యతిరేకించే వాళ్ళు, అసలు ఆర్ఎస్ఎస్ చేస్తున్న పని గురించి అవగాహన లేకుండా గుడ్డిగా మమ్మల్ని శత్రువులుగా భావించే వాళ్ళు అందరినీ ఒక్కసారి ఆర్ఎస్ఎస్ శాఖ ను సందర్శించవలసింది గా పదే పదే సంఘ పెద్దలు ఆహ్వానిస్తుంటారు. కరినగర్ లో కూడా అలాంటి వారు ఎవరైనా ఉంటే మార్చి 1 వ తేదీ గిద్ద పేరుమండ్ల దేవస్తానం మైదానం ఉదయం 7:00 కు జరుగనున్న కరినగర్ నగర శాఖల సంగమం కార్యక్రమం లో పాల్గొని, మేము చేస్తున్న పనిని స్వయంగా అనుభూతి చెందిన తర్వాత మా సంస్థ పట్ల మీ యొక్క అభిప్రాయాన్ని వ్యక్తం చేయవలసిందిగా హృదయపూర్వకంగా ఆహ్వానిస్తున్నాం. "శాఖ చిన్నదే – శాఖ కార్యక్రమం చిన్నదే.. కానీ శాఖ లోనే సంఘటనా శక్తి ఇమిడి ఉన్నది"

# గవర్నమెంట్ హాస్పిటల్ లో వాక్సిన్ కర్యక్రమం

మే కార్తీ దీనపత్రిక ఫిబ్రవరి 28 కరీంనగర్ జిల్లా విజయ్ మోహన్ రెడ్డి రూరల్ రిపోర్టర్

ఆడబిడ్డల సంపూర్ణ ఆరోగ్యమే లక్ష్యంగా వ్యాక్సిన్' కార్యక్రమం!
ఈనెల 28 నుండి దేశవ్యాప్తంగా ఉన్న ప్రతి ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలో..
14 నుండి 15 ఏళ్ల వయస్సు గల బాలికలకు టీకా పంపిణీ. ప్రతి బాలికకూ ఈ టీకా అందేలా సమిష్టిగా కృషి చేద్దాం..మన ఆడబిడ్డల ఆరోగ్యకరమైన భవిష్యత్తుకు భరోసా ఇద్దాం!

# డ్రైవర్ల అప్రమత్తత వల్లే ప్రమాదాలు తగ్గుతాయి..

**–పోలీస్ కమిషనర్ సాయి చైతన్య స్పష్టీకరణ**
**–అరైవ్ అలైవ్ 2026 రెండో దశలో ఉచిత కంటి, వినికిడి పరీక్షలు**

మేకార్తి దినపత్రిక
డ్రైవరు అప్రమత్తంగా ఆరోగ్యంగా ఉన్నప్పుడే రోడ్డు ప్రమాదాలను పూర్తిగా నియంత్రించే అవకాశాలు ఉంటాయని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్య స్పష్టం చేశారు. రోడ్డు ప్రమాదాలను తగ్గించడమే లక్ష్యంగా చేపట్టిన అరైవ్ అలైవ్ రెండవ దశ కార్యక్రమం నిజామాబాద్ జిల్లాలో విజయవంతంగా కొనసాగుతోంది. ఇందులో భాగంగా నిజామాబాద్ నగరంలో డ్రైవర్ల కోసం ఏర్పాటు చేసిన ఉచిత కంటి వినికిడి పరీక్ష శిబిరాన్ని పోలీస్ కమీషనర్ పి.సాయి చైతన్య శుక్రవారం ప్రారంభించారు. ఈ శిబిరానికి స్థానిక లయన్స్ ఐ హాస్పిటల్ యాజమాన్యం, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ వారి వైద్యుల సహకరంతో భారీ వాహన, ఆటో, అంబులెన్సు డ్రైవర్లకు సమగ్ర కంటి, వినికిడి పరీక్షలు నిర్వహించి, దూరదృష్టి లోపం, చూపు మందగించడం, కంటి ఒత్తిడి వంటి సమస్యలు ఉన్న డ్రైవర్లను గుర్తించారు. చూపు సమస్యలు ఉన్న డ్రైవర్లకు ఉచితంగా కళ్ళజోళ్లను, డ్రాప్స్, మాత్రలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో అత్యవసర సమయం లో సి.పి.ఆర్ చేసి ఏ విధముగా ప్రాణాలు కాపాడవచ్చో ట్రైనింగ్ ఇవ్వడం జరిగినది.ఈ సందర్భంగా డ్రైవర్లకు రోడ్డు భద్రతా నియమాలు, ట్రాఫిక్ చట్టాలు, డిఫెన్సివ్ డ్రైవింగ్ పద్ధతులపై అవగాహన కల్పించారు. అధిక వేగం, లేన్ క్రమశిక్షణ లోపం, అలసటతో



వాహనం నడపడం వంటి అంశాలు ప్రమాదాలకు దారి తీస్తాయని వివరించారు. ప్రయాణికుల ప్రాణ భద్రత డ్రైవర్ల బాధ్యతేనని తెలిపారు.నిజామాబాద్ పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ, డ్రైవర్లలో చూపు సంబంధిత సమస్యలు రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణంగా మారుతున్నాయని తెలిపారు. అందువల్ల ప్రతి డ్రైవర్ కాలానుగుణంగా కంటి పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. సరైన చూపు, ఆరోగ్యంపై శ్రద్ధ, ట్రాఫిక్ నియమాల ద్వారానే ప్రమాదాలను నివారించవచ్చని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమం ద్వారా డ్రైవర్లలో అవగాహన పెరిగి, రోడ్డు ప్రమాదాల నివారణకు గణనీయంగా దోహదపడుతుందని అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ డీ.సీ.పీ(అడ్మిన్), బస్వారెడ్డి, అడిషనల్ డీ.సీ.పీ (ఏ.ఆర్) .రామ్ చంద్ర రావు, ఏ.సీ.పీ లు ప్రకాష్, శ్రీనివాస్, వెంకటేశ్వర్ రెడ్డి, రాజా శేఖర్, మస్తాన్ అలీ, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ప్రసాద్, ఆర్.ఐ లు వినోద్, తిరుపతి, శ్రీనివాస్, ఐరాడ్ మేనేజర్ శ్రీ వర్షా నిహాంత్, ఐఎంఏ ప్రెసిడెంట్ డాక్టర్ విశాల్, సెక్రటరీ హరీష్ స్వామి, లయన్స్ కంటి హాస్పిటల్ సిబ్బంది డాక్టర్ దీప్తి, అలేఖ్య, వైశాలి, డాక్టర్ వినోద్ కుమార్, డ్రైవర్లు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## సలేశ్వరం జాతర ఏర్పాట్లపై ఎమ్మెల్యే సమీక్ష సమావేశం

**– మార్చి 18న ప్రారంభం కానున్న నల్లమల్ల అమర్నాథ్ యాత్ర**

మేకార్తి దినపత్రిక
నాగర్ కర్నూల్ జిల్లా అమ్రాబాద్ మండలం నల్లమల్ల అమర్నాథ్ యాత్రగా పేరుగాంచిన సలేశ్వరం లింగమయ్య స్వామి జాతర మార్చి 18 నుంచి ప్రారంభం కానుంది. ఈ నేపథ్యంలో అచ్చంపేట స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ చెంచు యువకులతో కలిసి జాతర ఏర్పాట్లపై సమీక్ష



సమావేశం నిర్వహించారు. లింగమయ్య స్వామి ఉత్సవాలను అత్యంత ఘనంగా నిర్వహించేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని హామీ ఇచ్చారు. ఏ విధంగా స్వామివారి జాతర ఏర్పాట్లలో స్థానిక చెంచు యువత చురుగ్గా పాల్గొని సహకరించాలని ఆయన కోరారు. సలేశ్వరం జాతరకు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి దర్శనం చేసుకోవాలని చెంచు యువత పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రాష్ట్ర నాయకులు చారకొండ బాలకృష్ణ మరియు లింగమయ్య స్వామి జాతర నిర్వాహక కమిటీ సభ్యులు, చెంచు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## విధుల పట్ల నిర్లక్ష్యం వహించే ఉపాధ్యాయులను తొలగించాలి

**– ఆందోళన వ్యక్తం చేస్తున్న విద్యార్థులు తల్లిదండ్రులు**

మేకార్తి దినపత్రిక
నాగర్ కర్నూల్ జిల్లా అమ్రాబాద్ మండలం వటవలపల్లి ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుల తీరుపై విద్యార్థుల తల్లిదండ్రులు మరియు గ్రామస్తులు శుక్రవారం ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఉదయం 10 గంటలు దాటినా కూడా టీచర్లు రాకపోవడంతో



పాఠశాల వద్ద విద్యార్థుల తల్లిదండ్రులు నిరసనను తెలిపారు. పాఠశాలలో 80 మంది విద్యార్థులకు గాను ముగ్గురు టీచర్లు మాత్రమే ఉన్నారని, వారు కూడా సమయానికి రాకపోవడంతో విద్యార్థుల భవిష్యత్తు అంధకారం అవుతుందని మండిపడ్డారు. విద్యార్థులను మంచి మార్గంలో నడిపించి ఉన్నత శిఖరాలకు చేర్చాల్సిన ఉపాధ్యాయులు సమయపాలన పాటించకపోవడం సరికాదని సూచించారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహించే ఉపాధ్యాయులను వెంటనే విధులనుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ విషయంపై విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులు డిఈఓ కు ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు.

## పట్టణంలోని పలు వార్డుల్లో స్థానిక ఎమ్మెల్యే పర్యటన

**– కాలనీవాసులతో మాట్లాడి సమస్యలపై చర్చ**

మేకార్తి దినపత్రిక



నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట పట్టణంలో శుక్రవారం ఉదయం పలు వార్డుల్లో మార్నింగ్ వాక్ చేస్తూ స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ పర్యటించారు. అడ్డా కూలీలను కలిసి వారి ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు అదేవిధంగా వార్డుల్లోని కాలనీవాసులతో మాట్లాడి స్థానిక సమస్యలపై చర్చించారు. మునిసిపాలిటీలోని సమస్యలన్నింటినీ వార్డుల వారిగా పరిష్కరిస్తామని ఈ సందర్భంగా ఆయన హామీ ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు అన్ని రకాల సదుపాయాలు కల్పిస్తుందనీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గార్లపాటి శ్రీనివాస్, గ్రంథాలయ చైర్మన్ రాజేందర్, మున్సిపల్ కమిషనర్ మురళి, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ అంతటి రజిత మల్లేష్, కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## డీఎస్పీ ఆధ్వర్యంలో వన్యప్రాణుల జీవన విధానంపై అవగాహన సదస్సు

**– ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎస్సైలు, సీఐలు, స్నేక్ క్యాచర్ సుమన్**

మేకార్తి దినపత్రిక
నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట పట్టణంలోని పోలీస్ స్టేషన్ పరిధిలో వన్యప్రాణుల జీవన విధానం గురించి ప్రజలకు అవగాహన కల్పించే ఉద్దేశంతో ఈ అవగాహన సదస్సు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. 27.02.2026 శుక్రవారం రోజున పోలీస్ శాఖ మరియు ఎన్విరాన్మెంటల్ అండ్ వైల్డ్ లైఫ్ కన్జర్వేషన్ సొసైటీ ఆధ్వర్యంలో ప్రజలకు వన్యప్రాణులు, జీవవైద్యం మరియు పాముల జీవన విధానం



గురించి అవగాహన కల్పించడం జరిగింది. స్నేక్ క్యాచర్ సుమన్ సేవలు మరువలేని అంటూ డిఎస్పి ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో అచ్చంపేట డిఎస్పి పల్లె శ్రీనివాస్ తో పాటు సిఐ నాగరాజు, ఎస్సై లు సద్దాం హుస్సేన్, ఇందిరా మరియు నియోజకవర్గం అన్ని మండలాల్లోని ఎస్ఐలు, సిఐలు మరియు స్నేక్ క్యాచర్ సుమన్ పాల్గొన్నారు.

## మామిళ్ళపల్లి లో రేపటి నుంచి లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలు

**– గ్రామస్తులు, భక్తులు పాల్గొని విజయవంతం చేయాలని...**
**ఆలయ కమిటీ సభ్యులు**

మేకార్తి దినపత్రిక
నాగర్ కర్నూలు జిల్లా పునందల మండలం మావిళ్ళపల్లిలో రేపటి నుంచి మార్చ్ 5 వరకు శ్రీ లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరగనున్నాయని ఆలయ కమిటీ సభ్యులు పేర్కొన్నారు. శనివారం



ఉదయం అభిషేకంతో ఉత్సవాలు ప్రారంభం కానున్నాయని మార్చి 2న శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారి కళ్యాణం అదేవిధంగా 3వ తేదీ రాత్రి స్వామివారి రథోత్సవం నిర్వహించనున్నారు. మార్చి 4వ తేదీన అశ్వవాహన సేవ మరియు ఐదవ తేదీన నాగవెల్లి తో స్వామివారి బ్రహ్మోత్సవాలు ఉన్నాయని ఆలయ నిర్వాహక కమిటీ సభ్యులు తెలియజేశారు. చుట్టుపక్కల గ్రామాల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలని, భక్తులు భారీగా తరలిరావాలని ఆలయ కమిటీ కోరుతుంది. ఈ కార్యక్రమంలో లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం చైర్మన్ మరియు ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన భవనానికి భూమి పూజ చేసిన సర్పంచ్

**– మన్ననూర్ ఆశ్రమ పాఠశాలలో క్వార్టర్స్, డైనింగ్ హాల్ నిర్మాణం**

మేకార్తి దినపత్రిక



నాగర్ కర్నూల్ జిల్లా అమ్రాబాద్ మండలం మన్ననూర్ గ్రామంలోని ప్రభుత్వ ఆశ్రమ పాఠశాల (బాలికల) లో వార్డెన్ తిరుపతమ్మ ఆధ్వర్యంలో నూతన భవనానికి సర్పంచ్ మంజుల రాజారాం భూమి పూజ చేయడం జరిగింది. ఆశ్రమ పాఠశాలలో బోధించే ఉపాధ్యాయుల కోసం క్వార్టర్స్ మరియు విద్యార్థుల కోసం అదనంగా ఒక డైనింగ్ హాల్ నిర్మించడానికి ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది అని హాస్టల్ వార్డెన్ తిరుపతమ్మ గారు తెలిపారు. విద్యార్థులు ఎక్కువ కావడంతో డైనింగ్ హాల్ కి ఇబ్బంది కలుగుతుందని ఉద్దేశంతో వార్డెన్ తిరుపతమ్మ ప్రత్యేక చొరవ తీసుకొని ప్రభుత్వానికి వినతి పత్రాన్ని అందించారు. తమ వినతీ పత్రాన్ని స్వీకరించిన ప్రభుత్వం నిధులు మంజూరు చేసినందుకు తిరుపతమ్మ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచి తో పాటు ఏఈ మరియు డిఈ, ఎంపీటీసీ దాసరి శీను కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## శ్రమ దాన కార్యక్రమం లో పాల్గొన్న బస్వాపూర్ సర్పంచ్..

మేకార్తి దినపత్రిక
కామారెడ్డి జిల్లా జుక్కల్ మండలంలోని బస్వాపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని నాల్గవ వార్డు లో శ్రమ దాన కార్యక్రమం లో పాల్గొన్న బస్వాపూర్ సర్పంచ్. శ్రీమతి. వి. రమణ సురేష్ గొండ పంచాయతీ కార్యదర్శి. భారద్వాజ్. ఉప సర్పంచ్. బి. అనిల్ కుమార్. మల్టీపర్పస్ కార్మికులు. ఎం గంగారం. జి. కిషన్. జి. యశ్వంత్. మారుతి గొండ. నాగగొండ. తదితరులు పాల్గొన్నారు.బస్వాపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని రుద్రపహాడ్.. కమ్యూనిటీ ప్లాంటేషన్లో వాటర్ డే లో పాల్గొన్న. సర్పంచ్. ఉప సర్పంచ్. పంచాయతీ కార్యదర్శి. కారోబారి. ఫీల్డ్ అసిస్టెంట్. ఏపీవో. జిపి ట్రాక్టర్ డ్రైవర్. తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ మరియు బిజెపి నేతల మధ్య ఘర్షణ

**– బల్మూరు మండలంలో ఏర్పడ్డ ఉద్రిక్త వాతావరణం**



మేకార్తి దినపత్రిక
నాగర్ కర్నూల్ జిల్లా బల్మూరు మండలంలో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. బల్మూరు లో కాంగ్రెస్ నేత ఖాదీర్, బిజెపి నేత సీతారాం రెడ్డి మధ్య తీవ్ర వాగ్వాదం జరిగి పరస్పర దాడులకు దారితీసింది. ఈ ఘటనలో గాయపడిన మాజీ ఎంపీటీసీ ఖాదీర్ బల్మూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. విరుపార్టీల నేతలు పోలీస్ స్టేషన్లో ఒకరిపై ఒకరు ఫిర్యాదు చేసుకోగా, నేడు ఇరువర్గాలు ఆందోళనకు పిలుపునివ్వడంతో బల్మూరు మండల కేంద్రంలో ఉత్కంఠ వాతావరణం నెలకొంది. ఇరువర్గానికి ఎలాంటి పాత కక్షలు లేవని దాడులకు పాల్పడడానికి రాజకీయాలు మాత్రమే కారణమని గ్రామ యువకులు పేర్కొన్నారు. యువతకు రాజకీయ స్ఫూర్తిని ఇవ్వాల్సిన సీనియర్ నాయకులే దాడులకు పాల్పడడం సరైనది కాదని యువకులు హెచ్చరించారు.

## విద్యార్థులకు సైన్స్ పట్ల అవగాహన కార్యక్రమం

**– ముఖ్యఅతిథిగా స్థానిక ఎమ్మెల్యే వంశీకృష్ణ**

మేకార్తి దినపత్రిక
నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట పట్టణ కేంద్రంలో మార్చి 2 తేదీ సోమవారం సైన్స్ డే సందర్భంగా జిఎన్ఆర్ గ్రూప్ ఆఫ్ ఇన్సిట్యూషన్స్ చైర్మన్ యడమ హేలరాజ్ యాదవ్ ఆధ్వర్యంలో అంగిరేకుల శంకరయ్య ఫంక్షన్ హాల్ విద్యార్థులకు సైన్సు అట్లా అవగాహన కార్యక్రమం నిర్వహించబడునుంది. ఈ



కార్యక్రమంలో విద్యార్థులు సైన్స్ వల్ల ఉండే ప్రయోజనాలు, సైన్స్ ని ఎలా వినియోగించుకోవాలి అనే అంశాలపై విద్యార్థులు ప్రదర్శన చూపించమన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అచ్చంపేట స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ హాజరు అవుతారని జిఎన్ఆర్ గ్రూప్ ఆఫ్ ఇన్సిట్యూషన్స్ చైర్మన్ యడమ హేలరాజ్ యాదవ్ తెలిపారు. ఈ కార్యక్రమానికి విద్యార్థులు తల్లిదండ్రులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## 7వ వార్డులో యుద్ధప్రతిపాదికన డ్రైనేజీ పనులు - కౌన్సిలర్ కొల్లి రవికిరణ్ చొరవ

మేకార్తి దినపత్రిక
వర్షపు నీటి ఇబ్బందులకు చెక్: రంగంలోకి దిగిన 7వ వార్డు కౌన్సిలర్ ప్రజల వెంటే కౌన్సిలర్ కొల్లి రవికిరణ్: క్షేత్రస్థాయిలో సమస్యల పరిశీలన తక్షణమే స్పందించిన కౌన్సిలర్: హర్షం వ్యక్తం చేస్తున్న వార్డు ప్రజలు



అశ్వారావుపేట మున్సిపాలిటీ పరిధిలోని 7వ వార్డులో గత రెండు రోజులుగా కురిసిన భారీ వర్షాల కారణంగా తలెత్తిన ప్రజా సమస్యలపై స్థానిక కౌన్సిలర్ కొల్లి రవికిరణ్ ప్రత్యేక దృష్టి సారించారు. వర్షపు నీరు నిలిచిపోయి ప్రజలు ఇబ్బందులు పడకుండా ఉండేందుకు ఆయన తక్షణ చర్యలు చేపట్టారు.ముఖ్యంగా వార్డులోని లోతట్టు ప్రాంతాల్లో పేరుకుపోయిన పూడికను తొలగించేందుకు జేసీబీ సహాయంతో డ్రైనేజీలను క్లీన్ చేయించారు. నీటి ప్రవాహం సజావుగా సాగేలా అవసరమైన చోట్ల కొత్తగా సిమెంట్ పైపులను (తూ రలు) వేయించి రహదారి సమస్యను పరిష్కరించారు. వర్షం తగ్గుముఖం పట్టగానే స్వయంగా క్షేత్రస్థాయిలో పర్యటించి, పనులను దగ్గరుండి పర్యవేక్షించిన కౌన్సిలర్ చొరవపై వార్డు ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## మెదక్ ఏడుపాయల ఆలయం మూసివేత

మేకార్తి దినపత్రిక
చంద్రగ్రహణం సందర్భంగా మార్చి 3న మంగళవారం ఏడుపాయల వన దుర్గాభవాని మాత ఆలయాన్ని మూసివేయనున్నట్లు ఈవో వీరేశం తెలిపారు. ఉదయం 5 గంటలకు అభిషేకం, అలంకరణ ముగిశాక 6 గంటల నుంచి ద్వారాలు మూసివేయనున్నట్లు చెప్పారు. ఆ రోజున అన్ని రకాల పూజలు, సేవలను నిలిపివేస్తామన్నారు. తిరిగి



మార్చి 4న బుధవారం ఉదయం శుద్ధి, సంప్రోక్షణ అనంతరం 8 గంటల నుంచి భక్తులకు దర్శనం కల్పిస్తామని

PRINTED,PUBLISHED & OWNED BY MEKARTHI SRINIVAS, Printed at SUNDAY PRINTING PRESS, H.No. 3-4297, SARASWATHI COMPLEX,SVN COLONY GUNTUR,ANDHRA PRADESH-522006.& Published from H.No. 12-166, RAJIV NAGAR,MUSTABAD, RAJANNA SIRICILLA DISTRICT-505404 TELANAGNA,.
RNI No.TGTEL /25/A2356,Editor : MEKARTHI SRINIVAS, Cell: 9014726022.e-mail: MEKARTHI DINAPATRIKA@gmail.com